క్లుప్తంగా

చండీయాగంలో పాలకావడి మహోత్సవం



పూజలో పాల్గొన్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: లోక కల్యాణార్థం నగరంలోని సుందర్ టాకీస్ రోడ్‌లో గల 'అయోధ్య రామరాజ్యం నివాస ప్రాంగణంలో మంగళవారం సర్వశక్తి హోమంతో పాటు పాల కావడి మహోత్సవాన్ని నిర్వహించారు. బ్రహ్మశ్రీ రెంటాల సతీష్‌కుమార్ శర్మ ఆధ్వర్యాన 40మంది రుద్విక బృందం ఈ యాగాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సెషన్స్ జడ్జి రాజగోపాల్, కటకం ఉమ, చిన్ని, రాయపూడి రాజా, గిరిప్రసాద్, గొలి అనూష్ దండ్యాల లక్ష్మణ్‌రావు, జగన్, వాణి, శ్రావణి, ఉష, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి టీవీఎస్ అపాచీ నూతన మోడల్

ఖమ్మం మామిళ్లగూడెం: టీవీఎస్ కంపెనీ నూతనంగా రూపొందించిన అపాచీ ఆర్టీఆర్ 160 సీసీ బైక్‌ను మంగళవారం ఖమ్మం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగరాయ టీవీఎస్ షోరూంలో కంపెనీ టెరిటల్ మేనేజర్ సునీల్, షోరూం అధినేత మరిపుడి రాంబాబు వాహనాన్ని విడుదల చేసి ప్రత్యేకతలను వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు కోటేశ్వరావు, అలీ తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ ఫిల్మ్ సందడి

నేలకొండపల్లి: ముదిగొండ మండలం గోకినేపల్లికి చెందిన మహేష్ రూపొందిస్తున్న షార్ట్ ఫిల్మ్‌లో పలు సన్నివేశాలను మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం చిత్రీకరించారు. ఈ షార్ట్‌ఫిల్మ్‌లో హీరోగా మారి నటిస్తుండగా... స్థానిక కళాకారులతో చిత్రీకరిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. తనను చదివించడానికి అప్పులు చేసిన తండ్రి ఆత్మహత్య చేసుకుంటే పట్టుదలతో తనను తాను నిరూపించుకునేందుకు ఓ యువకుడు పడిన కష్టాలే ఇతివృత్తంగా షార్ట్ ఫిల్మ్ ఉంటుందని వెల్లడించారు.

సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు ఇవ్వాలి

ఖమ్మంరూరల్: ఖరీఫ్ సీజన్‌లో దళిత, గిరిజన రైతులకు ఎరువులు, పురుగుమందులు 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని రైతు సంఘం మండల నాయకుడు వి. సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తి సాధనలు, పరికరాలు గిరిజన, దళిత రైతులకు ఉచితంగా, మిగతా రైతులు సబ్సిడీతో ఇవ్వాలన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు మేరకు పంటలకు మద్దతు ధర కల్పించాలని, పంట నష్ట పరిహారాన్ని తక్షణమే అందించాలని పేర్కొన్నారు. పంటల బీమా పథకాన్ని రైతులందరికీ వర్తింపచేయాలని, ప్రభుత్వం వరికి ప్రకటించిన రూ.500 బోనస్ ఇవ్వాలని తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని శ్రీరామ్ హిల్స్‌లో గల దుర్గాభవాని వృద్ధాశ్రమంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ ఘట్టమనేని బాబూరావు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించగా.. క్లబ్ ప్రతినిధులు డాక్టర్ రాఘవరెడ్డి, డాక్టర్ డీపీసీ రావు, క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షుడు డాక్టర్ బి.శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరాం, విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నియామకం..

ఖమ్మంఅర్బన్: నగరంలోని బల్లేపల్లి చెరువు మత్స్యకారుల సహకార సంఘానికి మంగళవారం మత్యశాఖ అధికారులు సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా గొడుగు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా జాల రామయ్య, ప్రధాన కార్యదర్శిగా గంటా నాగేశ్వరరావుతో పాటు మరో ఆరుగురు డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. అనంతరం కమిటీకి ఎన్నిక పత్రాలు అందజేశారు.

చలో హైదరాబాద్‌ను అడ్డుకున్న పోలీసులు

నేలకొండపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులు వెళ్లకుండా స్థానిక పోలీసులు అడ్డుకున్నారు. మంగళవారం మండలం నుంచి ప్రత్యేక వాహనంలో తరలివెళ్తున్న వారిని తెల్లవారు జామున రాజేశ్వరపురం వద్ద అడ్డుకుని సంఘం నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు రహిముతుల్లా మాట్లాడుతూ.. సమస్యలను తెలిపేందుకు వెళ్తున్న తమను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని, తమ సమస్యలను పరిష్కరించే వరకూ ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు వంగూరి నాగరాజు, బుచ్చిరాములు, పొట్టపింజర బాబు, నగేష్, సైదులు, నాగేశ్వరరావు, వీరబాబు, షేక్ అక్బర్ తదితరులు ఉన్నారు.

మార్కెట్ ఆదాయానికి గండి..!

నేలకొండపల్లి మార్కెట్ నుంచి ముదిగొండ తొలగింపు ?

- ముదిగొండ కేంద్రంగా కొత్త మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు
- ఇకపై ఆదాయం కోల్పోనున్న వైనం
- పంపకాల్లో నిమగ్నమైన యంత్రాంగం
- నేలకొండపల్లి మార్కెట్‌లోనే 12 కూసుమంచి గ్రామాలు



నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం

తెలంగాణ ప్రభుత్వం జిల్లాలో మరో రెండు వ్యవసాయ మార్కెట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉన్న ముదిగొండ మండలాన్ని తొలగించి కొత్త మార్కెట్ ర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఇన్నాళ్లు అండగా ఉండి.. ఆదుకున్న మండలాన్ని తొలగిస్తే మార్కెట్ కమిటీ భారీగా ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. అయితే, కూసుమంచి మండలంలోని 12 గ్రామాలతో కలిపి నేలకొండపల్లి మార్కెట్ మిగులుతుంది.

నేలకొండపల్లి: నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి మండలాలకు సంబంధించిన గ్రామాలు విలీనమై ఉన్నాయి. కాగా, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మరో రెండు మార్కెట్లు ఏర్పాటుచేయాలని నిర్ణయించగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఖమ్మం మార్కెట్ పరిధిలో ఉన్న చింతకానిని విడదీసి ఒక మార్కెట్, నేలకొండపల్లి మార్కెట్ పరిధిలో ఉన్న ముదిగొండను విడదీసి ఇంకో మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించారు.

44 గ్రామాలతో మార్కెట్..

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలు ఉన్నాయి. ఇందులో కూసుమంచి మండలంలోని పలు గ్రామ పంచాయతీలు ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్‌లో, 12 జీపీలు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్నాయి. కాగా, ముదిగొండ కేంద్రంగా కొత్త మార్కెట్‌లో ఏర్పాటుతో 44 గ్రామపంచాయతీలతో నేలకొండపల్లి మార్కెట్ నిలవనుంది.

పంపకాల్లో నిమగ్నం..

నేలకొండపల్లి నుంచి ముదిగొండను తరలిస్తున్న తరుణంలో ఇక్కడ ఆదాయ, వ్యయాలు, సిబ్బంది, ఆస్తులు తదితర వివరాలను అందించాలని మార్కెటింగ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మార్కెట్‌కు సంబంధించిన చెక్‌పోస్టులు, అక్కడ పని చేసే ఏఎంఎస్, జేఎంఎస్‌లు, సెక్యూరిటీ గార్డులు, ఆస్తుల వివరాలను ఇప్పటికే పంపించినట్లు సమాచారం. ఇక్కడ పని చేసే సిబ్బంది దాదాపు ఐదుగురిని కొత్త మార్కెట్‌కు కేటాయించే అవకాశమున్నట్లు తెలిసింది.



కొత్త మార్కెట్‌లో విలీనం కానున్న వల్లభి చెక్‌పోస్ట్

రూ.40 లక్షల ఆదాయం ఔట్..

జిల్లాలో ప్రతీ ఏటా ఆదాయంలో ఆదర్శంగా నిలుస్తున్న మార్కెట్ ఇక నుంచి భారీగా ఆదాయం కోల్పోనుంది. నేలకొండపల్లి మార్కెట్‌కు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న ముదిగొండ మండలం ఉంది. మండలంలోని జిన్నింగ్ మిల్లు, రాష్ట్ర సరిహద్దుగా ఉన్న వల్లభి చెక్‌పోస్టు, ముదిగొండ చెక్‌పోస్టుల ద్వారా ప్రతీ ఏటా రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఆదాయం వస్తుంది. నేలకొండపల్లి మార్కెట్ పరిధిలో నాయకన్‌గూడెం, పైనంపల్లి చెక్‌పోస్టుల ద్వారా ఆదాయం మాత్రమే వస్తుండగా.. ఇక నుంచి ఆదాయం కోల్పోవాల్సి ఉంటుంది.

ప్రతిపాదనలు వాస్తవమే..

కొత్త మార్కెట్‌కు సంబంధించి నేలకొండపల్లి మార్కెట్ నుంచి వివరాలు అడిగారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు వివరాలు తయారు చేశాం. ఆస్తులు, ఆదాయ, వ్యయాలు, సిబ్బంది తదితర వివరాలతో నివేదిక రూపొందించాం.

– ఆర్.సంతోష్, మార్కెట్ కార్యదర్శి, నేలకొండపల్లి

నగరంలో కమిషనర్ పర్యటన

- వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లో శీతల గిడ్డంగి నిర్మాణానికి పరిశీలన చేయండి
- డ్రెయినేజీల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు
- కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య



54వ డివిజన్‌లో డ్రెయినేజీని పరిశీలిస్తున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా 54వ డివిజన్‌లోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌తో పాటు పలు రోడ్లు, సమస్యాత్మకంగా ఉన్న డ్రెయినేజీలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెజ్ అండ్ నాన్‌వెజ్ సమీకృత మార్కెట్‌లో పండ్లను స్టోర్ చేసుకునేందుకు శీతల గిడ్డంగి నిర్మాణానికి పరిశీలన చేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్ నిర్వహణ కోసం ఇద్దరు సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. ఈనేపథ్యాన మార్కెట్ పని వేళలను ఈఓ శ్వేతను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ ఆవరణలో మొక్కలు నాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఖాళీగా ఉన్న షాపులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డివిజన్‌లోని డ్రెయినేజీలను పరిశీలించి నీరు నిల్వ లేకుండా సాధ్యమైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పాకుడు తొలగించారు..



శుభ్రం చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని నెహ్రూనగర్‌లో గల ఓ ఆస్పత్రి భవనంపై నిలిచిన నీటిని, పాకుడును తొలగించారు. మంగళవారం సాక్షి దినపత్రికలో 'నీళ్లు నిలిచి.. పాకుడు పట్టి..'అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే ఈ కాలంలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రచారం చేస్తున్నా కొంత మంది పెడచెవిన పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు సంబంధిత భవనాన్ని కేఎంసీ సిబ్బంది పరిశీలించి, ఆస్పత్రి సిబ్బంది, కేఎంసీ కార్మికుల చేత శుభ్రం చేయించారు. మరోసారి అపరిశుభ్రంగా ఉంచితే పెనాల్టీ విధిస్తామని హెచ్చరించారు.

మానవ అక్రమ రవాణాపై అవగాహన

కామేపల్లి/తిరుమలాయపాలెం: డ్రగ్స్, ఆయుధాల అక్రమ రవాణా తర్వాత ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మారిన మానవ అక్రమ రవాణాను అరికట్టాలని, బాల్య వివాహాలను నిరోధించాలని ఎస్సైలు సాయికుమార్, గిరిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యాన నిర్వహించిన అవగాహన సదస్సులో కామేపల్లిలో సాయికుమార్ రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శైలా, సోషల్ మొబిలైజర్ జర్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి మాట్లాడారు. బాలల అక్రమ రవాణాకు చైల్డ్‌లైన్ 1098, మహిళలకు 100కు డయల్ చేయాలన్నారు. అనంతరం కామేపల్లి హైస్కూల్‌లో ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ద్వారా పిల్లలకు అవగాహన కల్పించగా.. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఎస్ఎస్ పీఓ రామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీడ్కోలు.. స్వాగతం..

రఘునాథపాలెం: మండలంలోని సూర్యతండా గ్రామ పంచాయతీలో మంగళవారం నూతన కార్యదర్శిగా బదిలీపై వచ్చిన మాలోత్ రవికి స్వాగతం, బదిలీ అయిన కార్యదర్శి ఉమేష్‌లకు వీడ్కోలు పలుకుతూ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కార్యదర్శిగా పంచాయతీ అభివృద్ధిలో కీలకంగా పనిచేసిన ఉమేష్ సేవలను గ్రామస్తులు కొనియాడారు. అదే తీరుగా కొత్తగా వచ్చిన కార్యదర్శి పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పలువురు కోరారు. మాజీ మార్కెట్ డైరెక్టర్ జీఎస్ సూర్య, మాజీ వార్డు సభ్యుడు అంగోత్ సుధాకర్, మాజీ విద్య కమిటీ చైర్మన్ ఉపేందర్, అంగోత్ హచ్య, అంగోత్ సూర్య, భూక్య శంకర్, భూక్య శ్రీను, జాటోత్ వాస్య, జాటోత్ రోహిత్, బాల తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం...

కామేపల్లి: మండలంలోని కొమ్మినేపల్లి హైస్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల బదిలీ, పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు హెచ్ఎం జ్యోతి ఆధ్వర్యాన మంగళవారం శాలువాలు, పూలమాలలతో ఉపాధ్యాయులను సత్కరించారు. ఎంఎన్ఓ నాగేశ్వరరావు, రమేష్, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి పి.రాములు, నరసింహారావు, సత్యనారాయణ, శ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

4న 'స్నేహం కోసం' సినీ గీతాంజలి



ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చేనెల 4న 'స్నేహం కోసం'పేరిట మ్యూజికల్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు స్వర మాలిక కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నేపల్లి మల్లికార్జున్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆహ్వాన పత్రిక, కరపత్రాలను ఖమ్మంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సినీ గీతాంజలిలో వివిధ ప్రాంతాల గాయకులు పాల్గొంటారని, ఇంద్రనోమిక సంగీత నాట్యాలయం వారి కూచిపూడి నృత్యప్రదర్శన ఉంటుందని వెల్లడించారు.ఎస్.వీ.రమణ, పీ.వీ.నటరాజ్, మహేష్‌గౌడ్, స్వర్ణశ్రీ, శ్రీదేవి, మోహనకృష్ణ, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

చినుకు పడితే చిత్తడే..

నగరంలోని శివారు కాలనీలు సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. సరైన రోడ్లు, డ్రెయినేజీలు లేకపోవడంతో వానాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మట్టి రోడ్లు కావడంతో వర్షం కురిస్తే గుంతలు ఏర్పడి అందులో నీరు నిలిచి చెరువులను తలపిస్తోంది. వర్షాలు తగ్గిన రెండు, మూడు రోజులకు నీరు పోయినా.. బురదమయం కావడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి డివిజన్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆ డివిజన్ వాసులు కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్



3వ డివిజన్ ఇండస్ట్రియల్ ఏరియాలో..



బురదమయమైన 5వ డివిజన్‌లోని ఓ రహదారి

సాగర్ జలాలు విడుదల చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్/నేలకొండపల్లి: పాలేరు ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు పాత కాల్వ ద్వారా సాగర్ నీటిని విడుదల చేయాలని ఖమ్మంలో మంగళవారం తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధికారులను కోరారు. నాగార్జునసాగర్ నిండే వరకు ఎదురు చూడకుండా రైతులకు మేలు కలిగేలా వెంటనే నీరు విడుదల చేయాలని, లేకుంటే ఆ నీరంతా సముద్రంలోకి పోతుందన్నారు. నీటిని వృథా చేయకుండా ఇప్పటి నుండే రైతుల పంట సాగుకు నీటిని, చెరువుల్లోకి తాగునీటిని విడుదల చేయాలని కోరారు. అలాగే నేలకొండపల్లిలో జరిగిన సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సాగర్ జలాలు విడుదల చేయడంతో పాటు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. అంతేకాక రైతు భరోసా పథకం కింద పెట్టుబడులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రచ్చా నరసింహారావు, ఇంటూరి అశోక్, రాసాల కనకయ్య, కట్టికోల వెంకన్న, చింతలపాటి భాస్కర్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ

బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు టీకుమట్ల వీరుగౌడ్, రేఖా సత్యనారాయణయాదవ్, జిక్కిలి రాజుయాదవ్, దొంగల సత్యనారాయణ, వెంకట్, రుద్రగాని మాధవ్, రవి, వెంకటేశ్వర్లు, నున్నా రవి, అల్లిక అంజయ్య, కోటేశ్వరావు, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలు...



జెడ్పీ సెంటర్‌లో ధర్నా చేస్తున్న ఉద్యమకారులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం మయూరిసెంటర్‌లోని అమరవీరుల స్థూపం నుంచి పాత బస్టాండ్, వైరా రోడ్, జెడ్పీ వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ధోరణితో నష్టపోగా ఈ ప్రభుత్వమైనా స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, మధు గౌడ్, రవీంద్రచౌహాన్, నరేందర్, ఎల్.సతీష్, వెంకటేశ్వరావు, నాగేశ్వరరావు, నాగుల్‌మీరా, రాజేందర్, నాగరాజు, వరలక్ష్మి, స్రవంతి, అనంతలక్ష్మి, స్వరూపరాణి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

ఖమ్మంమయూరిసెంటర్: సంక్షేమ వసతి గృహాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా హాస్టళ్లలో కనీస సదుపాయాలు కల్పించలేదన్నారు. ఇకనైనా వసతులు కల్పించి మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మం సహకారనగర్: ప్రైవేట్ పాఠశాలల్లో టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు కోరారు. ఈమేరకు మంగళవారం డీఈఓ సోమశేఖరశర్మను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సెలవు దినాలు, రెండో శనివారాల్లో ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు దామాల సత్యనారాయణ, సురేష్, సరిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రహదారి ఏర్పాటుకు సహకరించండి

నేలకొండపల్లి: రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే అటవీ ప్రాంతంలో రహదారి నిర్మాణానికి కృషి చేయాలని నేలకొండపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ వెనికె జానకీరామయ్య కోరారు. మండలంలోని అప్పలనరసింహాపురం – ఏపీలోని జగ్గయ్యపేట వెళ్లే ప్రధాన రహదారిలో అటవీ ప్రాంతం ఉన్నందున రహదారి ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయించాలని మంగళవారం ఏపీలోని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు వినతిపత్రం అందించారు. నాయకులు బందెల ప్రసాద్, పి.వీరబాబు, జీ.కోటేశ్వరరావు, నరసింహాయాదవ్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలోనే ఆస్పత్రిని కొనసాగిస్తాం



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెంకు మంజూరైన ఆస్పత్రిని ఇక్కడే కొనసాగించడంతో పాటు మాతాశిశు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కృషి చేస్తారని మంత్రి కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో అఖిలపక్షం నాయకులు దయాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం బృందం నాయకులు తిరుమలాయపాలెంలో షాపింగ్ కాంప్లెక్స్, పబ్లిక్ టాయిలెట్లు, ఎస్‌బీఐ బ్రాంచ్, ఐటీఐ కళాశాల, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని దయాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి కృషి చేస్తామని దయాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, టీడీపీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండబాల కరుణాకర్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం, బీఎస్పీ జిల్లా నాయకుడు కొమ్ము పుల్లయ్యతో పాటు గంటా కృష్ణ, కొలిచలం స్వామి, గొర్రెపాటి వీరస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ సంబరాలు



నేలకొండపల్లి: పాలాభిషేకం చేస్తున్న నాయకులు



కామేపల్లి: స్వీట్లు తినిపించుకుంటున్న దృశ్యం

నేలకొండపల్లి/కామేపల్లి: రైతులకు రూ.1.50 లక్షల రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా మండలాల్లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. నేలకొండపల్లి మండలంలోని రైతు వేదిక వద్ద నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ ఆధ్వర్యాన, కామేపల్లిలో జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నర్సింహారెడ్డి ఆధ్వర్యాన రైతులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం సీఎం, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, దమ్మలపాటి సత్యనారాయణ, మాలోత్ రాంచందర్‌నాయక్, శ్రీరాములు, సీతారాములు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొర్లకుంట్ల నాగేశ్వరరావు, బొందయ్య, నాగరాజు, అంజిని, తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెంలో 1,624 మందికి రుణమాఫీ..

రఘునాథపాలెం: మండలంలో ప్రభుత్వం ప్రకటించిన రెండో దఫా రూ.1.50 లక్షల లోపు రుణమాఫీతో 1,624 మంది రైతులకు లబ్ధి చేకూరినట్లు మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. మంగళవారం ఇందుకు సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్‌ను మండలంలోని వీవీపాలెం రైతు వేదికలో ఏర్పాటు చేయగా వారు పాల్గొని వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీనివాసరావు, ఏఓ బాస్కరరావు, ఎంపీటీసీ యరగర్ల హనుమంతురావు, సొసైటీ వైస్ చైర్మన్ రావేళ్ల శ్రీనివాసరావు, ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.